# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 259 పేజీలు - 6 శనివారం 10 ఆగస్టు 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.





- అభివృద్ధికి చిరునామా అర్థంలో రేవంత్ వెల్లడి


## తెలంగాణ.. ఇకపై ఫ్యూచర్ స్టేట్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 09:** ఇకపై తెలంగాణను 'ఫ్యూచర్ స్టేట్' అనే ట్యాగ్ లైన్‌తో పిలుద్దామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో ఫ్యూచర్ స్టేట్‌కు తెలంగాణ పర్యాయ పదంగా నిలుస్తుందని చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం.. కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. టెక్ యూనికార్న్ సీఈవోలను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఐటీ యూనికార్న్ ప్రతినిధులను తెలంగాణకు ఆహ్వానించారు. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చుదిద్దుకుందామని సీఎం పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త బ్రాండ్ తీసుకొచ్చారు. ఇకపై తెలంగాణను తెలంగాణ..ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కొత్త నినాదాన్ని వీలైనంత త్వరగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇకపై రాష్ట్రానికి ఇదే ట్యాగ్‌లైన్‌గా నిలవనుందన్నారు.తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ముందడుగు వేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసురావడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ఆయన...తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచవ్యాప్తంగా

వివరాలు 2లో

## గ్రూప్- 2 పోస్టులు పెంచాలి

- కేటీఆర్‌కు నిరుద్యోగ జేఏసీ వినతి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 09:** నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లు అమలయ్యే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావును నిరుద్యోగ జేఏసీ నాయకులు కోరారు. గ్రూప్-2కు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులు శుక్రవారం తెలంగాణభవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. గ్రూప్-2లో ఉద్యోగాల సంఖ్యను పెంచాలని, గ్రూప్-1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో అనుమతించేవిధంగా ప్రభుత్వంపై నిరుద్యోగుల పక్షాన ఒత్తిడి పెంచాలని కోరుతూ కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. నిరుద్యోగ జేఏసీగా తాము కూడా భవిషత్తులో కాంగ్రెస్ ప్రభుత్వంపై దశలవారీగా ఉద్యమాలకు కార్యాచరణ రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా వారు కేటీఆర్‌కు వివరించారు. బీఆర్ఎస్ పార్టీ పరంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని కేటీఆర్ వారికి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాల్సిందేనని స్పష్టంచేశారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో నిరుద్యోగ జేఏసీ నేతలు దామోదర్‌రెడ్డి, విక్రమ్‌తోపాటు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు తుంగ బాలు తదితరులు ఉన్నారు.

## తిహార్ జైలు నుంచి మనీష్ సిసోడియా విడుదల



**తొలి అక్షరం/ఢిల్లీ,ఆగస్టు 09:** ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో సంచలన పరిణామం చోటు చేసు కుంది. ఈ కేసులో భాగంగా అరెస్ట్ అయి తిహా ర్ జైల్లో ఉన్న ఆప్ నేత మనీష్ సిసోడియా శుక్రవారం విడుదల అయ్యారు. 18 నెలల సుదీర్ఘ విరామం తర్వాత సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తుది తీర్పును వెలువరించింది. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు, ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సైతం బెయిల్ మంజూరు కావడంతో ఆప్ నేతలు ఊపిరి పీల్చుకున్నారు.

## మోడీ ఫొటోను డీపీగా పెట్టుకోండి..

### కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు







## సుప్రీంలో కవిత బెయిల్ పిటిషన్

- సోమవారం విచారణకు వచ్చే ఛాన్స్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 09:** భారాస ఎమ్మెల్సీ కవిత సుప్రీను ఆశ్రయించారు. దిల్లీ మద్యం విధానానికి సంబంధించి ఈడీ, సీబీఐ నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్లను తిరస్కరిస్తూ జులై 1న దిల్లీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జాబితాలో కవిత పిటిషన్ లిస్ట్ అయింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. గత ఐదు నెలలుగా కవిత తిహాడ్ జైలులోనే ఉన్న విషయం తెలిసిందే.మరోవైపు.. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా జైలు నుంచి శుక్రవారం విడుదలయ్యారు. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో తిహాడ్ జైలు నుంచి 17 నెలల తర్వాత ఈ సాయంత్రం బయటకు వచ్చారు.

## 'కూటమి అభ్యర్థి ఎంపిక'పై ఉత్కంఠ



**తొలి అక్షరం/అమరావతి,ఆగస్టు 09:** ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సే ఉపఎన్నికలో కూటమి అభ్యర్థి ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. క్షేత్రస్థాయిలో ఓట్ల అధ్యయనానికి.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరుగురు సభ్యులతో కమిటీ వేశారు. ఈ కమిటీలో "గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తి, వంగలపూడి అనిత, పల్లా శ్రీనివాస రావులు మరియు జనసేన నుంచి పంచకర్ల రమేష్, భాజపా నుంచి విష్ణు కుమార్ రాజు లను కమిటీ సభ్యులు" గా నియమించారు. అర్బన్ మరియు రూరల్ కు సంబంధించి ఎన్ని ఓట్లున్నాయనే అంశంపై పూర్తి నివేదిక ఇవ్వాలని కమిటీని చంద్రబాబు ఆదేశించారు.ఎన్నికల ఫలితాల తర్వాత.. చాలా మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఇప్పటికే కూటమికి మద్దతు తెలిపారని, అయితే కొంత మంది ఎంపీటీసీలు, జెడ్పీటీసీలను వైసీపీ ఇప్పటికే క్యాంపులకు తరలించిందని అధినేత దృష్టికి తెచ్చినట్లు తెలుస్తోంది. అభ్యర్థిగా ఎవరిని ప్రకటించినా.. ఆ వ్యక్తిని తప్పక గెలిపించుకొస్తామని, అయితే తుది నిర్ణయాధికారం మాత్రం పార్టీ అధినేతనే తీసుకుంటారని ఆ పార్టీ నేతలు చెప్తున్నారు. అయితే క్షేత్రస్థాయి స్థితిగతులను బేరీజు వేస్తూ.. తనకు నివేదించాలని సభ్యులకు చంద్రబాబు సూచించారు.



## నీట్-పీజీ పరీక్ష వాయిదా కుదరదు

- వాయిదా పిటిషన్లను తిరస్కరించిన సుప్రీం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 09:** నీట్-పీజీ పరీక్షను వాయిదా వేసేందుకు సుప్రీం తిరస్కరించింది. ఈ పరీక్షను వాయిదా వేసి విద్యార్థుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టలేమని వ్యాఖ్యానించింది. దేశంలో వైద్య విద్య పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరేందుకు ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. ఈ తీర్పుతో షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 11న ఆదివారం ఈ పరీక్ష జరగనుంది. గత ఏడేళ్లుగా నీట్ పీజీ పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తోంది. పేపర్ లీకేజీ ఆరోపణలు రాలేదు. అయితే, నీట్-యూజీ 2024 పరీక్షపై దేశ వ్యాప్తంగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం కావడంతో, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నీట్ పీజీ పరీక్షను కేంద్రం వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా 185 నగరాల్లో ఆగస్టు 11న కంప్యూటర్ ఆధారిత విధానంలో రెండు షిఫ్టుల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష ఆధారంగా మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.



## ఆగస్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ

- వైరా సభ ద్వారా రైతులకు రుణవిముక్తి ప్రకటన
- రైతులతో ఆనాడు భారీ బహిరంగ సభ
- ఇందిరమ్మ రాజ్యంతో రైతుల్లో ఆనందం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి




## సుంకిశాల పాపం బిఆర్ఎస్ ప్రభుత్వానిదే



## వక్ఫ్ జెపిసిలో నలుగురు తెలుగు ఎంపిలు

### - హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్‌కు చోటు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 09:** వక్ఫ్ సవరణ చట్టం బిల్లుపై 21 మంది లోక్‌సభ, 10 మంది రాజ్యసభ ఎంపీలతో సంయుక్త పార్లమెంటరీ కమిటీ జేపీసీని నియమించారు. ఇందులో నలుగురు తెలుగు ఎంపీలకు అవకాశం లభించింది. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ(హైదరాబాద్), భాజపా ఎంపీ డీకే అరుణ (మహబూబ్‌నగర్), తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు(నరసరావుపేట), వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి(రాజ్యసభ) సభ్యులుగా ఉంటారు. వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు తెచ్చే దిశగా రూపొందించిన సవరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం కాస్త వెనక్కి తగ్గిన సంగతి తెలిసిందే. గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై విపక్షాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపించనున్నట్లు కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు.

## సుంకిశాల పాపం బిఆర్ఎస్ ప్రభుత్వానిదే

- సంఘటన చిన్నదే.. నష్టం తక్కువే
- ఆందోళన వద్దు.. కాంట్రాక్టరే భరిస్తారు
- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కాంగ్రెస్ సర్కారుపై విమర్శలు సరికాదు: గుత్తా



**తొలి అక్షరం/నల్లగొండ,ఆగస్టు 09:** బీఆర్ఎస్ హయాంలోనే సుంకిశాల పంప్ హౌజ్ పనులు జరిగాయని భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కూలిపోయిన రిటైనింగ్ వాల్‌ను శుక్రవారం మంత్రులు పరిశీలించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి ఉత్తమ్ సుంకిశాల పంప్ హౌజ్ ను సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటన సోషల్ మీడియా ద్వారానే ప్రభుత్వానికి తెలిసింది.. వెంటనే ప్రభుత్వం స్పందించిందన్నారు. వాటర్ వర్క్స్ అధికారులు విచారణ చేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్ అమెరికా నుంచి తిరిగి వచ్చిన తరువాత వారితో చర్చించి తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో దక్షిణ తెలంగాణ నిర్లక్ష్యానికి గురైందన్నారు. సుంకిశాల ఘటనపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జరిగిన ఘటన చిన్నదేనని, నష్టం కూడా తక్కువేనని, దానిని కాంట్రాక్టరే భరిస్తారని ఉత్తమ్ చెప్పారు. ప్రజలకు, ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదని మంత్రి పేర్కొన్నారు. నిర్మాణం పూర్తి కావడానికి ఒకటి, రెండు నెలలు ఆలస్యం అవుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్ఎల్బీసీని తాము పూర్తి చేస్తామని చెప్పారు. డిండి ఎత్తిపోతల పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. బీఆర్ఎస్ ఎందుకు తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. సుంకిశాల ప్రాజెక్టు కూలడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతే కారణం అని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. సుంకిశాలలో నిర్మించిన ప్రాజెక్టు కూలిన ప్రాంతాన్ని పరిశీలించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించిందన్నారు. ప్రాజెక్టు కూలిన ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామ న్నారు. జరిగిన నష్టాన్ని నిర్మాణ సంస్థే భరిస్తుందన్నారు. ఘటనపై విచారం వ్యక్తం చేస్తున్నామని.. అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ పనులు పూర్తి చేయాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సుంకిశాల పంప్ హౌస్ ను ఎందుకు ప్రారంభించారో కేసీఆర్, కేటీఆర్ కే తెలియాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. జంట నగరాలకు తాగునీరు అందించేందుకు సుంకిశాల అవసరం లేదని అన్నారు. ఇది కేసీఆర్ మానస పుత్రికనో లేక కేటీఆర్ మానస పుత్రికనో అర్థం కావడం లేదని విమర్శించారు. కేటీఆర్ రాజకీయ విమర్శలు చేయడం సరికాదని.. కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేయడం సరికాదని గుత్తా పేర్కొన్నారు. గోదావరి నదిపై ప్రాజెక్టుల నిర్మాణం జరిగినంత వేగంగా కృష్ణా నది ప్రాజెక్టుల పనులు జరగడం లేదని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.

## సైబర్ మోసం

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 09:** 'మీ ఫోన్ నంబర్‌తో ఢిల్లీకి డ్రగ్ సరఫరా అవుతున్నాయి.. మిమ్మల్ని విచారించాలి.. అందుకు ఆర్బీఐ అకౌంట్‌కు మీ ఖాతాలోని డబ్బులన్నీ బదిలీ చేయాలి' అంటూ 80 ఏండ్ల వృద్ధురాలిని బెదిరించిన సైబర్ నేరగాళ్లు.. లక్షలు కాజేశారు. పోలీస్ కమిషనర్‌నంటూ.. బాధితు రాలికి ఫోన్ చేసిన ఆగంతకులు.. 'ఢిల్లీకి సరఫరా అవుతున్న పార్సిల్‌పై మీ ఫోన్ నంబర్ ఉంది. దోషులను గుర్తుపడుతాం'. అంటూ నమ్మించి.. రూ. 22 లక్షలను తమ ఖాతాల్లోకి బదిలీ చేసుకున్నారు. **భయపెట్టి..** దావూద్ ఇబ్రహీం గ్యాంగ్‌తో మీకు సంబంధాలున్నాయి.. మీపై అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది'..అంటూ ఓ ప్రభుత్వ ఉద్యోగం చేసే 60 ఏండ్ల వ్యక్తిని భయాందోళనకు గురిచేసి..దోచేశారు సైబర్‌నేరగాళు ..బ్యాంకుఖాతాలు ఫ్రీజ్ చేస్తామం'టూ.. బెదిరించారు.

# ఆదివాసీల పరిరక్షణకు ప్రభుత్వం కృషి

### - స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడి ఆదివాసీ సంస్కృతి ప్రత్యేకమైనది: మంత్రి సీతక్క
### - ఘనంగా ఆదివాసీ దినోత్సవం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 09:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఘనంగా వేడుకలను నిర్వహించింది. హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న కుమ్రం భీమ్ ఆదివాసి భవన్ లో జరిగిన ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ంచాయితీరాజ్ శాఖామాత్యులు దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నివసిస్తున్న ఆదివాసులది ప్రత్యేకమైన సంస్కృతి అని, ఈ సంస్కృతి పరిరక్షణకు ప్రస్తుత ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని కొనియాడారు. సీతక్క మాట్లాడుతూ 'ఆదివాసీ సంస్కృతి ప్రత్యేకమైనది, ప్రాచీనమైనది, శాస్త్రీయ మైనదని, ఒకప్పుడు ధనికులు చీదరించుకున్న ఆదివాసీ సంస్కృతే ఇప్పుడు శాస్త్రీయమైనదని, ఆరోగ్యకరమైనదని పాటిస్తున్నారు.



ఉదాహరణగా ఇప్ప పువ్వులను తీసుకుంటే%ా% ఇప్ప పువ్వు, కాయల నుంచి ఎన్నో రకాల ఆహార పదార్థాలు, నూనెలు, చివరికి కల్లును కూడా ఆదివాసీలు తయారు చేసుకుంటారు.కాబట్టి ఇప్ప పువ్వుల చెట్టు వంటి ఎన్నో రకాల చెట్లను ఆదివాసీలు కొట్టక అటవీ సంరక్షణ చేస్తుంటారు. ఇలాంటి ఆదివాసీ జీవనమే నాగరిక ప్రజలకు కూడా ఆదర్శం, ఆచరణీయం' అన్నారు. వేడుకలలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన తెగలకు చెందిన ఆదివాసీ కళాకారులు తమ ఆటపాటలతో అతిథులను ఆహ్వానం పలికారు. అనంతరం అతిథులు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద, కుమ్రం భీమ్, రాంజీ గోండ్ విగ్రహాల వద్ద పూజలు చేశారు. ఆ తరువాత ఆదివాసీ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ ఉత్పత్తులు, హస్తకళలను తిలకించి కొన్ని కళాఖండాలను కొనుగోలు చేశారు.కార్యక్రమాలలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులు, ఆటగాళ్లు, కుటీర పరిశ్రమల బృందాలను అతిథులు సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జాటోత్ రాంచందర్ నాయక్, డాక్టర్ మురళీ నాయక్ భూక్యా (మహబూబాబాద్), బెల్లయ్య నాయక్, టైకార్ ఛైర్మన్, డా ఎ.శరత్, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కె. సీతాలక్ష్మి, సెక్రటరీ, గురుకులం, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు, కుల పెద్దలు, మేడారం జాతర పూజార్ల సంఘం అధ్యక్షులు దిద్దబోయిన జగ్గారావు బృందం తదితరులు పాల్గొన్నారు. అతిథులకు ఆదివాసీ వంటకాలతో విందు భోజనం ఏర్పాటు చేశారు.

## తెలంగాణ..ఇకపై ఫ్యూచర్ స్టేట్

(మొదటి పేజీ తరువాయి)

అందరూ త్వరగా గుర్తుంచుకునేలా ట్యాగ్‌లైన్ సూచించారు. ఇకపై తెలంగాణను తెలంగాణ..దిఫ్యూచర్ స్టేట్ గా పిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నాల్గో నగరంలో నిర్మిస్తున్నామని ఇందులో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో లాంటి ప్రాజెక్ట్‌లతో తెలంగాణ రాష్ట్రం భవిష్యత్ పూర్తిగా మారనుందన్న ఆయన...అందుకే దీన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా నామకరణం చేశామన్నారు. మెట్రోసిటీగా ఎదిగిన హైదరాబాద్‌ను మరింత విస్తరిస్తున్నామని...కొత్తగా మరో మహానగరమే నిర్మిస్తున్నామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి....పెట్టుబడులు పెట్టేందుకు తరలిరావాని కోరారు. అమెరికాలో ఏ నగరానికి ఆనగరం ప్రత్యేకమేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో వివిధ రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ప్రతి రాష్ట్రానికి దాని గుర్తింపు తెలియజేసేలా ఓ సరికొత్త ట్యాగ్‌లైన్ ఉండడాన్ని సీఎం రేవంత్ గమనించారు. అవుటాఫ్ మెనీ.. వన్ అనేది న్యూయార్క్ నినాదం కాగా... టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారని తెలుసుకున్నారు. అలాగే కాలిఫోర్నియాకు యురేకా అనే ట్యాగ్‌లైన్ ఉండడాన్ని గమనించారు. ఇదంతా ఎందుకు అని అక్కడి వారిని సంప్రదించగా....ఇదే తమ బ్రాండ్ నినాదమని చెప్పారు. ప్రజలకు బాగా గుర్తుండిపోవాలన్నా...నిత్యం తమలో స్ఫూర్తి నింపేలా ఆయా రాష్ట్రాలకు ట్యాగ్‌లైన్ల్ పెట్టుకుంటారని తెలిసింది. అక్కడి ప్రజలకు ఎక్కువ ఆ రాష్ట్రం పేరు కన్నా...ట్యాగ్‌లైన్లే గుర్తుంటాయని చెప్పారు. దీంతో అప్పటికప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ఓ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ...ది ఫ్యూచర్ స్టేట్ అంటూ నామకరణం చేశారు.ఇకపై రాష్ట్రాన్ని అందరూ ఇలాగే పిలవాలని పిలుపునిచ్చారు. ఫ్యూచర్ స్టేట్‌లో పెట్టుబడులు పెడితే మీ ఫ్యూచర్‌కు ఢోకా ఉండదని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రానున్నది అంతా ఏఐ టెక్నాలజీ కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఆ తరహా పరిశ్రమలను హైదరాబాద్ తీసుకొచ్చేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తోంది. ఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ స్వర్గధామమని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం సైతం పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను అనుసరిస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు హైదరాబాద్ వచ్చి అక్కడి పరిస్థితులను చూసి పెట్టుబడులు పెట్టాలని కోరారు. ప్రభుత్వం తరఫున అన్ని అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి శీధర్‌బాబు హామీ ఇచ్చారు. ప్రపంచ టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూలమైన వాతావరణం ఉందన్నారు.

## ఆగష్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ

- వైరా సభ ద్వారా రైతులకు రుణవిముక్తి ప్రకటన
- రైతులతో ఆనాడు భారీ బహిరంగ సభ
- ఇందిరమ్మ రాజ్యంతో రైతుల్లో ఆనందం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**తొలి అక్షరం/ఖమ్మం,ఆగస్టు 09:** రెండు లక్షల వరకు ఆగష్టు 15లోపు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఆగస్ట్ 15లోపు రుణాలు వైరాలో భారీ రైతు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. వైరా నుంచి ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులకు రుణ విముక్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారని.... కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టడం కోసం వైరా సభలో రైతులు పండుగ లాగా పాల్గొని మన రైతాంగ సోదరులు మంచి సందేశం ఇచ్చేలా సభ జరుపుతామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 2 లక్షల రైతుల రుణ మాఫీ చేస్తాం అని హామీ ఇచ్చామని.. చేసి చూపిస్తున్నామని తెలిపారు. జూలై 15 న జీవో ఇచ్చామని.. 18 జూలైన ఒక లక్ష రూపాయల రుషమాఫీ 6,983 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రెండవ సారీ రూ.6190.02 కోట్లతో జూలై మాసంలో మళ్ళీ విడుదల చేశామన్నారు. లక్షన్నర వరకు రుణం ఉన్న వాళ్ళందరికి నేరుగా 12289 కోట్లు 16.29 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేశామని తెలిపారు. ఫూర్ణ బ్జడెట్‌లో రుణ మాఫీ ఒక్కటే కాదు... రైతు భీమాకి సంబంధించి ఒక వెయ్యి , 500 కోట్లు రైతుల తరుపున ప్రభుత్వం కడుతుందన్నారు. క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ కూడా చేస్తున్నామన్నారు. రైతులు కట్టాల్సిన రూ.1,350 కోట్లు కడుతున్నామని వెల్లడించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72 వేల కోట్లు కేటాయించామన్నారు. పండే ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఉద్యానవన పంటలు, డ్రిప్, సింప్రన్‌కు ఆధునీకరణకు నిధులు మంజూరు చేశామన్నారు. రూ.1,450 కోట్లతో పూర్తి చేసే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి సీతారామ పేరు పెట్టి కేసీఆర్ ప్రభుత్వం రూ.23 వేల కోట్లుకు పెంచి దోపిడీ చేసిందని ఆరోపించారు. ఆనాటి నుంచి కాంగ్రెస్ ఖండిస్తూ వస్తోందన్నారు. రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టినా ఒక ఎకరాకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రుల సమక్షంలో రివ్యూ చేశామన్నారు. తక్కువ ఖర్చుతో నీళ్ళు పారించే విధానంతో అతి తక్కువ ఖర్చుతో కేవలం రూ.75 కోట్లతో లక్షన్నర ఎకరాలు పండించేలా సీతారామ ప్రాజెక్ట్ లింకు కెనాల్‌తో పనులు చేశామన్నారు. ఎన్ఎస్‌పీ లింకు , వైరా కెనాల్‌కు లింకు కలపటమే రేపటి కార్యక్రమమని... ఇదీ మా నిబద్ధతకు తార్కాణం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## మోడీ ఫొటోను డీపీగా పెట్టుకోండి..

### - కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 09:** హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో ఈనెల 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేసి దేశ భక్తిని చాటి చెప్పాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అందులో భాగంగా శనివారం నుంచి పంద్రాగస్టు వరకు ప్రతి ఒక్కరూ ప్రధాని మోడీ, దేశభక్తుల ఫొటోలను వాట్సప్ డీపీలుగా పెట్టుకోవాలని సూచించారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో ఉన్న బండి సంజయ్ శుక్రవారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ శ్రేణులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ బూత్ కమిటీ మొదలు రాష్ట్రస్థాయి నాయకుడి వరకు పార్టీ జెండాలను పక్కనపెట్టి దేశభక్తిని ప్రజల్లో పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా లక్ష్యమన్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షులు తప్పనిసరిగా తమ పోలింగ్ బూత్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి జాతీయ జెండా కొనేలా చేసి పంద్రాగస్టు రోజు ఆయా ఇండ్లపై ఎగరేసేలా అవగాహన కల్పించాలని సూచించారు.అందులో భాగంగా ప్రతి బీజేపీ కార్యకర్త కనీసం 50 మందికి తగ్గకుండా ఫోన్లు చేయడంతోపాటు జాతీయ జెండా ఎగరేయాలని కోరుతూ వంద మందికి సందేశాలు పంపాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నెలకొల్పిన జాతీయ నేతల విగ్రహాలను శుద్ధి చేయాలని సూచించారు. దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించాలని, అందులో భాగంగా ఈనెల 12న ఉదయం 10 గంటలకు కరీంనగర్ లో నిర్వహించే తిరంగ యాత్రలో తాను పాల్గొంటానని తెలిపారు. మరోవైపు పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో 80 శాతానికి పైగా ఓట్లు పోలైన పోలింగ్ బూత్ ల ఎంపిక పూర్తయ్యిందని, పంద్రాగస్టు తరువాత ఆయా పోలింగ్ బూత్ కమిటీలను సన్మానించడంతోపాటు నగదు ప్రోత్సాహకాలు అందిస్తామని బండి సంజయ్ స్పష్టంచేశారు. **నేడు హైదరాబాద్ కు 'బీఎస్‌కే'...** పార్లమెంట్ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడిన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ శనివారం తెలంగాణకు రానున్నారు. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పార్టీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసి కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలకు హాజరవడంతోపాటు వివిధ అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు.

## ఆదివాసీల కలను నిజం చేసిన ఘనత కేసీఆర్‌దే

### - 10 శాతం రిజర్వేషన్లు అమలు చేశాం
### - మాజీ మంత్రి హరీశ్‌రావు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 09:** ఆదివాసీ గిరిజనుల కలను సాకారం చేసిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. గిరిజన బిడ్డల దశాబ్దాల డిమాండ్లను నెరవేర్చారని తెలిపారు. 'ప్రపంచ ఆదివాసీ దినోత్సవం' సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. 'విధ్వంసపు దారుల నుంచి వికసిత తోవలు. మోడువారిన బతుకుల్లో మోదుగు పూల పరిమళాలు' అ ని ఆదివాసీ గిరిజనుల కోసం కే సీఆర్ సర్కార్ చేసిన ప్రయత్నాలను అభివర్ణించారు. 'మావ నాటే మావ రాజ్%ా% మా తం డాలో మా రాజ్యం' అనే ప్రజాస్వామిక ఆకాంక్షను సాకారం చేస్తూ 3146 గూడేలను, తండాలను పంచాయతీలుగా చేశారని గుర్తు చేశారు. విద్య, ఉద్యోగ రంగాల్లో గిరిజనుల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేందుకు 10 శాతం రిజర్వేషన్లను అ మలు చేస్తూ దేశానికే రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపారని, 'జల్..జంగల్.. జమీన్' నిజం చేసిన ఘనత కేసీఆర్‌దేనని ఉదహరించారు.



## ముత్యాలమ్మ ఆలయం వద్ద భక్తులకు తాగునీటి వసతి ఏర్పాటు

### - పనులను పరిశీలించిన కమిషనర్ స్వామి,వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి



**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్టు9:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయంలో శుక్రవారం చేతి పంపును ఏర్పాటు చేశారు.మున్సిపల్ చైర్పర్సన్ సింధూర కుమారి, వైస్ చైర్మన్ మధు రెడ్డి బుచ్చిరెడ్డి ల కృషితో కమిషనర్ స్వామి ఆలయంలో నిరుపయోగం గా ఉండి మరమ్మతు కు నోచుకోని చేతిపంపును వినియోగం లోకి తీసుకు వచ్చేదుందుకు చర్యలు తీసుకున్నారు. భక్తులకు తాగునీళ్ల ఏర్పాటను చేశారు.ఈనెల 11న జరగనున్న ముత్యాలమ్మ పండుగ వేడుకలకు కమిషనర్ తాగునీళ్ల ఏర్పాటు తో పాటు ఆలయం లో పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు.

## ఎస్సై జన్మదిన సందర్భంగా కలిసిన జర్నలిస్టులు




**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్ట్9:**మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల స్థానిక ఎస్సై పి.రాజు జన్మదిన సందర్భంగా ఆయనను జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. దంతలపల్లి మండల తొలి అక్షరం రిపోర్టర్ అనపర్తి వీరన్న,న్యూస్ నైన్ టుడే రిపోర్టర్ శ్రీనివాస్ చారి తదితరులు ఉన్నారు.

## రామన్న గూడెం వడ్డెర సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు9:** మండలంలోని రామన్న గూడెం వడ్డెర సంఘంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండలం లోని వివిధ గ్రామాలలో ఎన్నిక సందర్భంగా ఇందులో భాగంగానే శుక్రవారం జరిగిన సమావేశంలో రామన్నగూడెం వడ్డెర సంఘం ఎన్నిక ను ఎన్నుకున్నారు.వడ్డెర సంఘం అధ్యక్షులుగా ఆలకుంట్ల సాయిలు,ఉపాధ్యక్షులు బొంత యాకయ్య,ప్రధాన కార్యదర్శి ఆలకుంట్ల సాంబరాజు,కోశాధికారి వల్లపు ఐలయ్య ను ఎన్నుకొనగా కార్యవర్గ సభ్యులుగా శివరాత్రి ఎల్లయ్య,బొంత దేవరాజ్ ఇరుగదిండ్ల వెంకటస్వామి,ఇరుగా దిండ్ల శ్రీను,ఓర్సు సారయ్య, బొంత వెంకన్న,బొంత దేవరాజ్,ఇరుగ దిండ్ల యాకయ్య,సంతోష్,సత్తయ్య,గుంజ విష్ణు,వల్లపు ఎల్లయ్య ఎన్నుకొన్నారు.

## రామస్వామి మరణం చాలా బాధాకరం

### - మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు

**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగష్టు9:** నెల్లికుదురు మండల కేంద్రమున కు చెందిన పాము రామస్వామి మరణం చాలా బాధాకరమని మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన పాము రామస్వామి మృత దేహాన్ని సందర్శించి ఘననివాళు లర్పించారు.కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. అనంతరం వారికి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసాను భూతితెలియజేశారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి వెంకన్న,సలుగు బ్రహ్మయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఆకుల కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.



# పచ్చదనం పరిశుభ్రత మొక్కలు పెంచడం అందరి బాధ్యత

### - పాఠశాలలో మొక్కలు నాటిన మరిపెడ ఎంపీడీవో పి విజయ

**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్టు9:** మరిపెడ పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ ఇంట్లో మొక్కలు పెంచుకోవాలని మరిపెడ ఎంపీడీవో పి.విజయ అన్నారు.శుక్రవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి ఎంపీడీవో పి విజయ లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....వర్షాకాలం సీజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ చెట్లను నాటి స్వచ్ఛమైన గాలిని ఆస్వాదించాలని ఆమె కోరారు.



ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి రూ.20వేల విరాళం పంచాయతీ కార్యదర్శి బి.లక్ష్మి మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి మానవత్వంతో గ్రామ అభివృద్ధికి ఆర్థిక చేయూతను ఇచ్చారు.శుక్రవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంకు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,ఎంపీడీవో పి విజయ సమక్షంలో 20వేల రూపాయలను ఆమెకు ఈ నిధిని శానిటేషన్, దోమల నివారణ పాకింగ్ నిమిత్తం కోసం గ్రామపంచాయతీకి ఇచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి బి లక్ష్మి తెలిపారు.సర్పంచుల పరిపాలన పూర్తయిన తర్వాత పంచాయతీ మనుగడకు ఇబ్బందికరంగా మారిన పరిస్థితులలో దాతల సహకారంతో గ్రామంలోని చిన్న చిన్న పనులను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఇంకా ఎవరైనా దాతలు గ్రామ అభివృద్ధికి సహకరించేవారు ఉంటే ముందుకొచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శారద,టీచర్ రుబీనా,అంగన్వాడి టీచర్లు,కామిడ్ల లక్ష్మీకాంత, అలవాల సత్యవతి,ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, కారోబార్ అలవాల యాదగిరి,గ్రామ పంచాయతీకి చెందిన మల్టీపర్పస్ వర్కర్లు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

### - ఎంపిఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్ట్9:** స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఎంపీవో సూర్యనారాయణ తెలిపారు శుక్రవారం తెట్టెలపాడు గ్రామాన్ని సందర్శించి స్వచ్ఛదనం పచ్చదనం పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యత అని సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వార్డ్ ప్రజలందరూ వారి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు,వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం,రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలను తొలగించి మురికి కాలువలని శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లించడం,అలాగే ఫాగింగ్ కూడా చేపించడానికి గ్రామంలో మాజీ సర్పంచ్ వార్డు సభ్యులు కలిసి స్వచ్ఛదనం పచ్చదనం



కార్యక్రమంలో పాల్గొనలని అని అన్నారు.ఎంపీఓ సూర్యనారాయణ తెట్టెలపాడు గ్రామములో జరుగుతున్న స్వచ్ఛతనం పచ్చదనం పారిశుధ్య పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ గ్రామంలో గల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సక్రమంగా నిర్వహించాలని పిల్లలకు ఎటువంటి ఇబ్బందులకు కలగకూడదని సూచనలు సలహాలు ఇచ్చారు.పంచాయతీ



కార్యదర్శి వినోద్ కుమార్,ఏఎన్ఎం పప్పుల ధనమ్మ, ఆశా కార్యకర్తలు చిర్రా నర్సమ్మ,రజిత,అంగన్వాడీ టీచర్లు అప్పమ్మ, రమ,గ్రామ దీపికలు ధనలక్ష్మి,కుసుమ, గ్రామపంచాయతీ సిబ్బంది రమేష్,గ్రామ ప్రజలు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వాయనాడ్ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

### - సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్ట్9:** కేరళ రాష్ట్రం లోని వాయనాడ్ వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరణ తిరుమలాయపాలెం లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేరళలోని వరద బాధితుల సహాయార్థం మండల కేంద్రంలో షాప్ టు షాప్ ప్రజల వద్ద విరాళాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ...కేరళలో తుఫాను బాధితులు అత్యంత విషాదకరంగా వరదల్లో కొట్టుకొని పోయి వందలాది మంది ప్రజలు చనిపోవడం జరిగింది. నిరాశ్రయులైనటువంటి ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని అందుకు ప్రజలందరూ విరాళాలు ఇచ్చి సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నెరసుల వెంకటేష్ కొమ్ము నాగేశ్వరరావు దిండు మంగపతి పాపిట్ల సత్యనారాయణ దేవ సహాయం కొలిచలం స్వామి వెంకన్న రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసుల హక్కులు డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

### - ఎరుకల సంఘం మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శైలజ

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు9:** ఆదివాసుల హక్కులు,డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఎరుకల సంఘం మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ ప్రభుత్వాన్ని కోరారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని తొర్రూర్ మండల కేంద్రంలో నడిగడ్డ శైలజ ఆధ్వర్యంలో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఆదివాసి గిరిజన తెగల హక్కులను రక్షించాలని అన్నారు.ఆదివాసులకు అడవుల మీద హక్కు ఉన్న ఆదివాసులనే నేడు అడవుల నుంచి తరిమే ప్రయత్నం చేస్తున్నారని,ఏళ్ల తరబడి భూమిని సాగు చేస్తుంటే అటవీ హక్కుల చట్టం పేరుతో ఆదివాసులను ఇబ్బందులకు గురవుతున్నారని,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు నడిగడ్డ మానస,వరిగడ్డ నాగమణి, మాదగాని రమ, తొర్రూర్,దంతాలపల్లి మండలాల అధ్యక్షులు తిరుపతి ఏసు,మానుపాటి సారంగం, పెద్దవంగర కార్యదర్శి మాదగాని వెంకన్న,నాయకులు మాదగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల వారీగా పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలి

### - రైతులకు రుణమాఫీ రెన్యువల్ చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్ట్9:** సొసైటీ పరిధిలోని రైతులు పంట రుణాలను గ్రామాల వారిగా రెన్యువల్ చేసుకోవాలని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి కోరారు.శుక్రవారం చెన్నారావుపేట సొసైటీ కార్యాలయం ఆవరణలో రుణమాఫీ పొందిన రైతులకు పంటరుణాల రెన్యువల్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....సొసైటీలో రైతులు తీసుకున్న పంట రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.1లక్ష 50 వేల వరకు రుణమాఫీ చేశారన్నారు.రుణమాఫీకి సంబంధించిన పంట రుణాల రెన్యువల్ చెక్కులను రైతులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 2024-25సంవత్సరానికి గాను పంట రుణాలను రెన్యువల్ చేసు కొని సంఘ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.అదేవిధంగా గ్రామాల వారీగా పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలనీ రైతులకు సూచించారు.సోమవారం అక్కల్ చెడ, అమీనాబాద్, కోనాపురం, మంగళవారం మగ్దుంపురం, జల్లి, కొత్తూరు, బుధవారం చెన్నారావుపేట, ఎల్లాయ గూడెం, గురువారం ఉప్పరపల్లి, రాగంపేట, శుక్రవారం రాజ పల్లె, ముదిగొండ, శనివారం పాపయ్యపేట, చంద్రుగొండ గ్రామాల రైతులకు రెన్యువల్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్,వన్ బి, ఆధార్ జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు, ఈసి తీసుకొని వచ్చి పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధుసూదన్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్లు మజ్జిగ రాంబాబు,జంగిలి రాజు,ఇస్లావత్ గోపి,గూల్ల కవిత,ఎడ్ల మంజుల నారాయణరెడ్డి,జున్నుతుల రమాదేవి మహేందర్ రెడ్డి,బానోతు పూల్ శంకర్,కంచ కోమల,కాంగ్రెస్ మండల ఉపా ధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి నరసయ్య,చిట్టె రవి కుమార్,గంగిడి మౌనిక్ రెడ్డి, సొసైటీ సీఈవో చిట్టె రవి,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం: ఎంపీడీవో షేక్ సిలార్



**తొలి అక్షరం/తిరుమలయపాలెం,ఆగస్ట్9:** మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం అని మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ సిలార్ అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మండల పరిధిలోని మహమ్మదాపురం, మేడేపల్లి,దమ్మాయిగూడెం, స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం గ్రామాలలో చెత్తాచెదారం తొలగింపు పనులను పరిశీలించారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా గ్రామస్తులు అవగాహన కల్పించాలని సూచించారు గ్రామంలో తిరిగి మురుగు కాలువలను పరిశీలించారు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశ్రమగా ఉంచుకోవాలని రోజు డ్రైనేజీల్ని శుభ్రం చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో నరసింహారావు,ఈసీ అరుంధతి,టిఏ లు వెంకటేశ్వర్లు,మనోహర్ ఎఫ్ఏలు. రాజు,వెంకయ్య, పంచాయతీ కార్యదర్శులు యాకయ్య, రమేష్,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**- నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కూచిపూడి జగదీష్**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు9:** తిరుమలాయపాలెం నూతన ఎస్సైగా కూచిపూడి జగదీష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తొర్రూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడ నియమితులయ్యారు. తిరు మలాయపాలెం ఎస్సైగా పనిచేస్తున్న బైరెడ్డి గిరిధర్ రెడ్డి గూడూరు ఎస్సైగా బదిలీ అయ్యారు. తిరుమలాయపాలెం నూతన ఎస్సై కూచిపూడి జగదీష్ సిబ్బందితో సమావేశమై మండల పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో ఎంతటి వారైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో శాంతి భద్రతలను పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల వేళ బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

**- ఆరెకోడు తండాకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరిక - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దయాకర్ రెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు9:** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి పాలేరు నియోజకవర్గంలో బిగ్ షాక్ తగిలింది. నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు తండా కు చెందిన పలువురు ఆ పార్టీకి రాజీనామా చేసి మంత్రి పొంగులేటి శిబిరంలో శుక్రవారం చేరారు. పార్టీలోకి చేరిన గుగులోతు కృష్ణ, బాణోతు శ్రీను, బాణోతు కిషన్ రావు,బాణోతు హరిదాసు, బాణోతు ఉపేందర్,బాణోతు రామ్మూర్తి కి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ మండల నాయకులు అజ్మీరా అశోక్ నాయక్,సుదగాని ఉపేందర్,బాణోతు రాములు నాయక్, బాణోతు సీతారాం,భూక్య కీమా నాయక్, గునిగంటి రమేష్,గుగులోత్ శంకర్,మాలోతు రామ్మూర్తి,మాలోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలను దోచుకుంటున్న వారికి తగిన గుణపాఠం చెప్పాలి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు9:** భారతదేశ వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తూ అటవీ సంపదలను కాపాడుతూ వస్తున్న వారిపై పాలకులు వేడిపులు చేస్తున్నారని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ కేసముద్రం సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఫైండ్ల యాకయ్య అన్నారు. మహబూబాబాద్ మండలంలోని సద్రల గూడెం గ్రామంలో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని జరిపారు. గలిగే పెంటయ్య అధ్యక్షత వహించగా యాకయ్య మాట్లాడుతూ..జల్ జంగిల్ జమీన్ అంటూ భారతదేశ వ్యాప్తంగా అనేక తిరుగుబాట్లు గిరిజనుల నాయకత్వంలో వచ్చాయన్నారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యలపై సీత కన్ను వేశాయని వాటి అభివృద్ధికి తగిన నిధులను కేటాయించకుండా కాలయాపన చేస్తే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని ఏజెన్సీ గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మండల నాయకులు కొమరయ్య, వెంకన్న,కృష్ణ, కన్నయ్య, సురేష్,వెంకన్న,మమత, భద్రమ్మలు పాల్గొన్నారు.



# మాల అమరవీరుల సంస్మరణ సభ

**- నివాళులర్పించిన ప్రముఖ మాల మహానాడు నేతలు**

**- హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్ట్9:** ఖమ్మం జిల్లా మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మాల అమరవీరుల సంస్మరణ సభ స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగింది. శుక్రవారం మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొట్టే సుధాకర్ గుమ్మడి కనకరాజుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ సీనియర్ నాయకులు హైకోర్టు న్యాయవాది పళ్ళ రాజశేఖర్ రాష్ట్ర మాలమహానాడు ఉపాధ్యక్షులు సీనియర్ నేత గుంతేటి వీరభద్రయ్య గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ ముత్తమాల ప్రసాదు బాజీ జాలావతి ఎస్ వెంకటేశ్వర్లు కొరివి దయానందు తదితరులు పాల్గొని మాల అమృత వీరులకు నివాళులర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ...ఈ సమాజ వ్యవస్థలో దళిత బహుజన వర్గాల ప్రజలు సంపన్న వర్గాలకు సంబంధించిన వ్యక్తులకు రాజకీయాల పేరుతోమృతి చెందినటువంటి వారి కుటుంబ సభ్యులకు సంతాప సభలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ చర్యల వల్ల దళిత బహుజన ప్రజలు సేవకులుగా వ్యవస్థలో చూడబడుతున్నారు. తప్ప మనకు ఎలాంటి మంచి మర్యాదలు ఉండటం లేదని మాట్లాడారు...మాల జాతిలో




కూడా రాజకీయాలలో గాని సామాజిక సేవలో గాని కీలక పాత్ర పోషించి అమరులైనటువంటి మన జాతి వీరులకు ఎలాంటి గుర్తింపు లేకపోవడం అవమానకరమని చెప్పారు. ఇటువంటి సంస్మరణ సభలో నిర్వహించి మన జాతి బిడ్డలను మనం నివాళు లర్పించుకోవడం ఎంతో గర్వకారణం అని చెప్పారు. లింగాల రవికుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో నిర్మించిన ఉద్యమాలలో హైదరాబాద్ సెక్రటేరియట్ ముందు జరిగిన ధర్నాలు ఆనాటి గవర్నమెంట్ గుర్రాలతో తొక్కించిన దాంట్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని వారికి నివాళులర్పించడం మనకు గర్వకారణం అని చెప్పారు. మాల మహానాడు నిర్వహించినటువంటి ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించినటువంటి పీవీ రావు లాంటి వారు మృతి చెందటం మన జాతికి తీరని లోటు అని చెప్పారు. సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ తీర్పు సమాలోచన లేకుండా చేసిందని ఈ తీర్పుకోక దిశ దశ లేదని దీన్ని మళ్లీ పునరా ఆలోచన చేయాలని వర్గీకరణ రద్దు అయ్యే వరకు మాలల పోరాటం ఆగదని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్,నాయకులు తురక నాగేశ్వరరావు,కొరివి భాస్కర్,పేరం మల్లయ్య,కుమ్మరి వీరబాబు,తలారి రాధాకృష్ణ,ధారా సంజీవరావు, తప్పెట్ల భాస్కర్, గంగాధర్,దాసరి శ్రీనివాస్,జమ్మి వీరబాబు, ఏలియా రాములు,గాదరి బాబు,స్వాతి,జ్యోతి,నిర్మల,జ్యోతి, భవాని రమేష్,కాశయ్య,గిరి,ఆనందరావు,యేసు రత్నం,ఎర్ర రమేష్,నరసింహారావు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

---

# శ్రీ వికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం

**- ముఖ్య అతిథులుగా తహసీల్దార్ రాజు కుమార్, ఎస్సైమహేందర్**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్ట్9:** నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా మండలం లోని శ్రీ వికా స్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సి పాల్ తాటిపర్తి అంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తహసీల్దార్ రాజకుమార్,ఎస్సై మహేందర్ ముఖ్య అతిథులుగా హాజరై కళాశాలలో మొక్కలను నాటడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ..పర్యావరణాన్ని కాపాడి, కాలుష్యమును తగ్గించాలం టే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్క కుటుంబంలోని సభ్యులందరు ఖాళీ స్థలంలోనూ మొక్కలను నాటాలని అవి పెద్ద పెరిగి చెట్లుగా మారేంత వరకు బాధ్యత



తీసుకోవాలని అన్నారు. అడవుల శాతం తగ్గడం వలన నేడు ఆక్సిజన్ కొనవలసిన పరిస్థితి ఏర్పడిందని,అందుకే చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడడం వలన కాలుష్యమును తగ్గించవచ్చని, చెట్ల వలన ఆక్సిజన్ ఉచితంగా లభిస్తుందని అన్నారు. పచ్చదనం పరిశుభ్రతతో గ్రామాలు కళకళలాడుతూ ఉంటే అందరూ ఆరోగ్య ంగా ఉంటారని అన్నారు. కళాశాల ఆవరణంలో వంద మొక్కలను నాటడం జరిగింది. శ్రీ వికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ ఆనందరావు,శ్రీ వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే మధుకర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది యాకమ్మ, ఆధ్యాపకులు వెంకన్న, రాము,నజీమ,అశోక్, హరిభూషణ్,విద్యార్థులు పాల్గొన్నారు.

---

# 169మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**- పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యమని వెల్లడి**

**- ఖమ్మం రూరల్ మండలంలో 169 మందికి లబ్ధి**

**- సాయి గణేష్ నగర్‌లో తీజ్ సంబరాల్లో పాల్గొన్న శీనన్న**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్ట్9:** అనారోగ్య సమస్యలతో ప్రైవేటు,కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్యచికిత్స పొందిన పేదవారికి ఆర్థిక తోడ్పాటునిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పంపిణీ చేశారు. ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 169 మంది లబ్ధిదారులకు రామ్ లీలా ఫంక్షన్ హాల్లో రూ. 50లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అందుకోసమే ఆరోగ్యశ్రీని విజయవంతంగా అమలు చేస్తున్నానుని అన్నారు. గత ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని






పట్టించుకోలేదని,గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు నిధులు విడుదల చేయకుండా బీఆర్ఎస్ సర్కారు తాత్సారం చేసిందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అలా ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో పెండింగ లో ఉన్న ఫైళ్లకు కూడా నిధులు మంజూరు చేసి చెక్కులను అందజేస్తున్నామని అన్నారు. **తీజ్..జోష్:** స్థానిక సాయి గణేష్ నగర్ లో గురువారం రాత్రి నిర్వహించిన బంజారాల తీజ్ వేడుకలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు. కాసేపు వారితో కలిసి సంప్రదాయబద్ధంగా కోలాటమాడి.. అందరిలో జోష్ నింపారు. బంజారాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి,నాయకులు రామ్మూర్తి నాయక్,భుజంగ రెడ్డి, వీరారెడ్డి,అజ్మీరా అశోక్ నాయక్,రవి,తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# గంగమ్మ తల్లి నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడు: డా గోగుల ప్రతాపరెడ్డి

**తొలి అక్షరం/చెన్నరావుపేట(నర్సంపేట),ఆగస్టు9:** నర్సంపేటలో పాఖాల సరస్సు సందర్శించిన వరంగల్ జిల్లా బిజెపి నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాకాల సరస్సు మత్తడి పోస్తున్న సందర్భంగా కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహి ంచి, గంగమ్మతల్లికి పసుపు కుంకుమ సమర్పించి కొబ్బరికాయ కొట్టి గంగమ్మ తల్లిని వేడుకుంటూ పాఖాల ఆయకట్టు ద్వారా రైతుల కు సంవృద్ధిగా పంటలు పండి నర్సంపేట నియోజక వర్గ, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఖానాపూర్ మండల వ్యవసా యానికి ఆయువుపట్టు పాఖాల సరస్సు అని ప్రపంచంలో అతి పెద్ద రెండవ మంచినీటి సరస్సు అని ప్రకృతి సోయగాల నడుమ పక్షుల కమనీయ రాగాల తో అలరించే పచ్చని ప్రకృతితో ఆనం దాన్ని వెదజల్లుతుంది అని అన్నారు. ఖానాపూర్ మండల అధ్యక్షు లు ఆబోతు రాజు యాదవ్,నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్,వరంగల్ జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్



వీరన్న,కౌన్సిలర్ జుర్రు రాజు,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, సీనియర్ నాయకులు గడ్డం ఆంజనే యులు, గుడిపూడి రాధాకృష్ణ,బూడిద ముఖేష్,ఈసం లక్ష్మీనారా యణ, నియోజవర్గ యువ మోర్చా ఇంచార్జ్ కుంకిస విగ్నేష్ గౌడ్,సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ కోమండ్ల సప్తగిరి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్,యువ మోర్చా మండ ల అధ్యక్షులు ఆముదాల రమేష్,బీజేపీ కార్యదర్శి ఠాకూర్ విజయ్ సింగ్, నర్సంపేట పట్టణ,మండల పార్టీ నాయకులు, యువ మో ర్చా నాయకులు వివిధ మోర్చా నాయకులు పలువురు పాల్గొన్నారు.

# దొంగ బాబాలను ప్రజలు నమ్మవద్దు

**- గుర్రం బాబాను అరెస్ట్**
**- ఎవరైనా అపరిచితులు కనబడితే సమాచారం ఇవ్వండి: ఎస్సై గండ్రతి సతీష్**





**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్ట్9:** గుర్రం బాబాను అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్సై గండ్రాతి సతీష్.శుక్రవారం వీడియో కాల సమావేశంలో ఆయన తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ఇలాంటి దొంగ బాబాలను ప్రజలు నమ్మవద్దు.మండలంలోని పది రోజుల నుండి వివిధ గ్రామాలలో సంచరిస్తూ పూజా పేరిట ఒక్కొక్క వ్యక్తి నుండి 50వేల నుండి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్న గుర్రం బాబాను శుక్రవారం పోలీసులు నిఘా పెట్టి పడమటి గూడెం గ్రామంలో పట్టుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. పోలీసులు అన్ని గ్రామాలలో మూఢనమ్మకాలపై అవర్నెస్ ప్రోగ్రాములు పెట్టిన ప్రజలకు అర్థం కావట్లేదని ఎక్కడి నుంచో వచ్చినోని మాటలు నమ్మవద్దని ఇలాంటి వ్యక్తులు కాసులకు కక్కుర్తి పడి కుటుంబంలో కానీ, గ్రామాల్లో గాని మూఢనమ్మకాలపై విధ్వంసం రెచ్చగొట్టి పబ్బం కడుపుకుంటూ వేలాది మందిని దోసుకు తింటున్నారని ఇలాంటి వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి అపరిచితి వ్యక్తులు ఎవరైనా ఏ గ్రామానికి వచ్చిన పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట జిల్లా అయిన గుర్రం బాబా తోటి స్నేహితులను ఐదుగురిని కలుపుకుని ఒక గుర్రాన్ని కొనుగోలు చేసి బాబా అవుతారమెత్తారని ఎస్సై సతీష్ అన్నారు.గుర్రం బాబాతోపాటు అతని అనుచరులైన ఆరుగురు వ్యక్తులు ఆరెస్ట్,రిమాండ్ కి తరలించారు. వారి వద్ద నుండి ఒక వాహనం సీజ్ సీజ్ చేసి 9 వేల రూపాయలు,పలు రకాల వస్తువులు స్వాధీన పరచుకున్నారు.మూగజీవి అయిన గుర్రం బాబా గుర్రం ను సేఫ్ కస్టడీ కి పంపించినట్లు ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్రమేష్ విజయ్ తదితరులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అడవి బిడ్డలే పర్యావరణ పరిరక్షకులు

**- ఆదివాసి బిడ్డలే నాగరికత నిర్మాతలు**
**- ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర**








**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్9:** తరతరాలుగా యుగయుగాలుగా పర్యావరణాన్ని పరిరక్షిస్తుంది ఆదివాసి బిడ్డలు మాత్రమే.ఈ భూమి మీద మానవజాతి అవతరించిన దగ్గర నుంచి నేటి వరకు మానవుడు తనకు అనుకూలమైన అవసరమైన ఆనంద భరితమైన జీవితాన్ని నిర్మించుకుంటూ గుంపులు గుంపులుగా మానవ సమాజం కాస్త నేడు మహా నగరాల నిర్మాణం దిశగా మానవ సమాజం అడుగులు వేస్తుంది. ఆదిమయుగాల, రాతియుగాల నుంచి ఆధునిక యుగం వరకు మనిషి తన జీవితంలో ప్రకృతిని ఆరాధిస్తూ ప్రకృతి లో జీవించడం తప్ప మరొక అందమైన ప్రపంచాన్ని మనిషి నిర్మించుకోలేకపోతున్నాడు భూమి మీద మనిషి నిరంతరం అన్వేషిస్తూనే ఉన్నాడు.విశ్వాంతరాలను తనకు అనుకూలంగా విశ్వ విజ్ఞాన భాండాగారాన్ని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో నిమిషాల వ్యవధిలో తనకు కావలసిన పరిజ్ఞానాన్ని మనిషి పొందుతూనే ఉన్నాడు.ఎంత అభివృద్ధి సాధించినా ఎంత శాసన సాంకేతిక పరిజ్ఞానం సాధించిన మనిషి జీవితంలో ప్రకృతి మాత్రమే శాశ్వతమైనది.నేడు ప్రకృతిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీలు గుండులు,చెంచులు ప్రకృతితో మమేకమై తమ జీవన విధానంలో తమ సాంస్కృతిక వారసత్వ సంపదలో ప్రకృతిని మించిన దైవం మరొకటి లేదన్న సత్యాన్ని ఈనాటి వారికి మిగతా సమాజం నిరూపించలేకపోయింది. అందుకోసమే నేడు మన ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణాన్ని పరిరక్షించడంలో ఆదివాసీ బిడ్డలు అడవులను అడవి సంపదలను స్వచ్ఛమైన మనసుతో భవిష్యత్తు తరాలకు అందించగలిగిన ఏకైక వారధులు ఆదివాసి గిరిజన బిడ్డలు మాత్రమే అందుకోసమే భారత దేశ రాజ్యాంగంలో భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి ప్రపంచ మానవ హక్కుల పోరాట యోధుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తను రచించిన రాజ్యాంగంలో అడవి బిడ్డలకు మాత్రమే అడవి మీద హక్కులు చెందాలని “మా గూడెంలో మా రాజ్యం” రావాలని తమను నమ్ముకున్న బిడ్డల కోసం తమను నమ్ముకున్న ప్రజల కోసం కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయిన నమ్మిన సిద్ధాంతం కోసం ఎత్తిన కత్తిని దించకుండా రక్తపు పారుతున్న ప్రపంచ మానవాళి చరిత్రలోనే నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణాలను సైతం వదులుకున్న దీరవనితలు ఆదివాసీ అడవి బిడ్డలు.సమ్మక్క-సారాలమ్మలు పుట్టిన గడ్డ ఈ తెలుగు నేల నేడు ఆ అమరవీరుల సంస్మాన్న సభలే ఆసియా ఖండంలోనే ప్రపంచంలోని అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందింది.చరిత్ర పుట్టల్లో తన స్థానాన్ని తన సుస్థిరపరచుకుంది.నేడు పాలకవర్గాలు అభివృద్ధి పేరు మీద యురేనియం తవ్వకాల పేర్ల మీద అనేక ప్రాజెక్టుల పేర్ల మీద అమాయకులైన ఆదివాసి బిడ్డలను కొట్టి తన్ని తరిమేస్తూ ప్రాణాలను మానాలను హరిస్తున్నాయి పాలకవర్గాలు.కేవలం ఎన్నికల అప్పుడు మాత్రమే ఆదివాసి బిడ్డల మీద ఎన్నికల మ్యానిఫెస్టోలలో మాత్రమే లెక్కకు మించిన వాగ్దానాలు ఇస్తూ ఎన్నికల తర్వాతకి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ప్రస్తుతం రాజకీయ పార్టీల వైఖరి పాలకవర్గాల వైఖరి దాపరించింది.రోజురోజుకీ ఈ టెక్నాలజీ పుణ్యమా అని పక్కన ఉన్న మనిషిని మనిషిలా చూడలేని పరిస్థితి.ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ)పేరుమీద మానవత్వం లేని మానవ సమాజాన్ని నిర్మించుకుంటున్నాం మనం వీటన్నింటి నుంచి మనిషి తిరిగి ప్రకృతితో మమేకమై జీవిస్తేనే ఈ భూమ్మీద సుసంపన్నమైన సుస్థిరమైన అభివృద్ధి సాధించి మంచి జీవితంతో మనందరం జీవించగలుగుతాం అందుకోసం మన ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో అనేక ప్రాంతాలలో ముఖ్యంగా అమెజాన్ లాంటి అడవి ప్రాంతంలో అంతరించిపోయే దశలో ఉన్న ఆదివాసి జాతులను ఆదివాసి బిడ్డలను అంతర్జాతీయ సమాజం మానవత్వంతో అర్థం చేసుకొని వారి విలువలను వారి సాంప్రదాయాలను,వారి ఆచార వ్యవహారాలను ఆహార నియమ నిబంధన వలన వారిని ఆనందంగా జీవించే విధంగా ప్రతి ఒక్కరు కూడా అర్థం చేసుకొని నెలకు ఒకసారి సంవత్సరానికి నాలుగు సార్లు తగ్గకుండా భవిష్యత్తు తరాలకు మన చరిత్ర అయినా ఆదివాసీల చరిత్రను మనం పరిచయం చేయాలి లేకపోతే భవిష్యత్తు తరాలు మనల్ని చరిత్రని సమాధి చేసిన హంతకులుగా చూసే ప్రమాదం ఉంది.ఆ ప్రమాదంలో నువ్వు నేను కూడా సమిధనమై చరిత్రలో చరిత్ర హీనులుగా మిగలకముందే మీ మన అందరి ప్రపంచ పర్యావరణ సంస్థ ఆదివాసి బిడ్డలే పర్యావరణ పరిరక్షణకు తరత రాల సాంప్రదాయానికి చెరగని చిరునామాగా ఆదివాసి బిడ్డలను కీర్తిస్తుంది.వారి ఆలోచన విధానాన్ని స్వీకరిస్తూ ముందుకు సాగుతుంది మానవత్వంతో మానవ విలువలు తెలిసిన మానవ సమాజం మనమందరం కళ్ళు తెరిచి వారిని గౌరవించి వారితో ముందుకు సాగుతూ అడవులను అడవిలో ఉన్న సహజ సంపద లను జంతువులను సమస్త జీవరాశులను జీవవైవిద్యాల యం సంరక్షించుకోవడమే మన అందరి తక్షణ కర్తవ్యం జరగాల్సిన నష్టం ఎలాగో జరిగిపోయింది ఇక ఇప్పటికైనా ఒక్క నిమిషం కళ్ళు తెరిచి చూద్దాం రండి.పర్యావరణ పరిరక్షణ ఉద్యమ అభినందనలతో పర్యావరణ ప్రేమికుడు పర్యావరణ పరిరక్షకుడు.



# ఆలస్యం కావచ్చు..కానీ తిరస్కరణ జరగదు

**- సిసోడియాకు బెయిల్‌పై సునీతా కేజ్రీవాల్ స్పందన**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 09:** ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత మనీశ్ సిసోడియాకు భారీ ఊరట లభించిన క్రమంలో సిఎం కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ స్పదించారు. మద్యం కుంభకోణం కేసులో ఆయనకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూ చేసింది. ఈ నేపథ్యంలో సిసోడియాకు బెయిల్ రావడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ సతీమణి సునీతా కేజీవ్రాల్ తాజాగా స్పందించారు. ఆలస్యం అయినా న్యాయమే గెలుస్తుందని అర్థం వచ్చేలా ఓ ట్వీట్ పెట్టారు. 'న్యాయం జరగడంలో కొంత ఆలస్యం కావొచ్చు. కానీ, తిరస్కరించబడదు' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.మద్యం కుంభకోణం కేసులో గతేడాది ఫిబ్రవరి 26న సిసోడియాను అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి తీహార్ జైల్లోనే ఉంటున్నారు. బెయిల్ కోసం తీవ్రంగా పోరాటం చేశారు. ఈ క్రమంలో సుప్రీం తీర్పుతో 17 నెలలుగా జైలు జీవితాన్ని గడుపుతున్న సిసోడియాకు భారీ ఊరట లభించినట్లైంది. ఈ నేపథ్యంలో దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పుపై ఆమ్ ఆద్మీ పార్టీ సంతోషం వ్యక్తం చేసింది. చివరికి సత్యమే గెలిచింది అంటూ ఆప్ నేతలు సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నారు. ఇక ఇదే కేసులో సీఎం అరవింద్ కేజీవ్రాల్ కూడా అరెస్టైన విషయం తెలిసిందే. ఈ ఏడాది మార్చిలో కేజ్రీని ఈడీ అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి ఆయన కూడా బెయిల్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈడీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ.. ప్రస్తుతం సీబీఐ కేసులో తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.మరోవైపు కేజీ జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 20 వరకు పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కస్టడీ గడువు ముగియడంతో సీబీఐ ఆయనను తిహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరిచారు. మద్యం పాలసీ కేసులో సిబిఐ అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ కేజీవ్రాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు సోమవారం కొట్టివేసిన విషయం తెలిసిందే.

# వికాస్‌లో ఘనంగా ఆదివాసీ దినోత్సవం




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్9:** తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ ఆదివాసి వేషధారణలతో ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నారు.అలాగే వారి సంస్కృతిని సాంప్రదాయాలను ప్రతిబింబించేలా నృత్య ప్రదర్శనలు, వస్తువుల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థుల వేషధారణలు సాంప్రదాయక ఆదివాసి వస్తువులు ఆహుతులను అలరింపచేశాయి.పాఠశాల ప్రాంగణం అంతా ఆదివాసి నృత్యాలతో అంగరంగ వైభవంగా ప్రదర్శన సాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ...ఆదివాసీల జనజీవనం, సంప్రదాయాలు సంస్కృతి చరిత్రను ముందు తరాలకు తెలియజేసేలా ఉంటాయని అలాగే ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుకుంటూ ఉండే వాళ్ళ జీవన విధానం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ వేణుమాధవ్,నాగరాజు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీకి మాలోతు సురేష్ బాబు రాజీనామా



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), ఆగస్ట్9:** విద్యార్థి నాయకుడు నిత్యం విద్యారంగ సమస్యలపై కొట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి నేడు ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు మాలోతు సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఇకనుండి పార్టీకి గాని అతనికి ఎటువంటి సంబంధం లేదని వారు అన్నారు.రాజకీయంగా తన ఎదుగుదలకు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంతగానో ఉపయోగపడిందని కొనియాడారు.ఇకనుండి భవిష్యత్తులో విద్యార్థుల, యువకుల,పేద మధ్యతరగతి కుటుంబాల పట్ల తన గొంతు వినపడుతుందని అన్నారు.

# ప్రజల భద్రత, రక్షణకు అధిక ప్రాధాన్యం

**- బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో నిఘా**
**- తెలంగాణ డీజీపీ జితేందర్**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 09:** ప్రజల భద్రత, రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో, డేటా సెక్యూరిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'హ్యాకథాన్-2024' కార్యక్రమాన్ని డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం డిజిటల్ సైబర్ సెక్యూరిటీ ప్రధానమైనదిగా మారింది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటైనప్పటి నుంచి చాలా కేసులను ఛేదించాం. సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలకు తిరిగి నగదు చెల్లింపులు చేశాం. గత ఏడాదిలో సైబర్ క్రైమ్ వల్ల డబ్బు కోల్పోయిన బాధితులకు రూ.150 కోట్లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా తిరిగి అందజేశాం. ఈ హ్యాకథాన్‌లో దేశ విదేశాల నుంచి సుమారు 10వేల మంది పాల్గొనడం సంతోషంగా ఉంది. భవిష్యత్‌లోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తాం' అని డీజీపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఇతర అధికారులు పాల్గొన్నారు. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్‌లో నిఘా పెట్టామని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. నగరానికి అక్రమంగా వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. నగరంలోని బంగ్లాదేశీయులపై నిఘా ఉంచామని.. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల ప్రకారం చర్యలు చేపడతామన్నారు. ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుదుకు తెలంగాణ పోలీసు శాఖ సిద్ధంగా ఉందని డీజీపీ చెప్పారు.




## ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్

### - పూజా కార్యక్రమలతో ప్రారంభం




జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో 'ఎన్టీఆర్31' శుక్రవారం పూజా కార్యక్రమాలతో మొదలైంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ఇరు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'కేజీఎఫ్', 'సలార్' సినిమాలతో సక్సెస్ రేస్‌లో ఉన్న ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్‌తో సినిమాను ప్రకటించి చాలాకాలమైంది. తారక్ ఆర్ఆర్ఆర్, తదుపరి దేవర చిత్రాలతో బిజీగా ఉండటం, నీల్ సలార్ షూటింగ్‌తో బిజీగా ఉండటంతో సినిమా ప్రారంభం డిలే అయింది. వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా కోసం అభిమానులు ఎంతో ఆతురతగా ఎదురు చూస్తున్నారు. 2026 జనవరి 9 ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని చిత్ర బృందం తెలిపింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ నీల్ మాట్లాడుతూ 'ఈ చిత్రాన్ని అందరూ ఓ యాక్షన్ సినిమాలా భావిస్తారని నేను ముందే ఊహించాను. కానీ నేను నా జానర్‌లోకి వెళ్లాలనుకోవట్లేదు. నిజానికిది భిన్నమైన భావోద్వేగాలతో వైవిధ్యభరితంగా ఉండే చిత్రంగా ఉంటుంది. నాకిది చాలా కొత్త కథ' అని అన్నారు. 'ఎన్టీఆర్31' వర్కింగ్ టైటిల్‌తో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పేరు ఖరారు చేసినట్లు వార్తలు వినిపించాయి. అయితే టైటిల్ ఏంటనేది ఇంకా వెల్లడించలేదు. ఈ చిత్రాన్ని కూడా ప్రశాంత రెండు భాగాలుగా తెరకెక్కిస్తారని టాక్ నడుస్తోంది.



గృహ ప్రవేశ ఆహ్వానం

ఆహ్వానించు వారు: నరేష్ కందూర్ - అశ్విని
11-08-2024 ద్వారక నగర, కృష్ణ రెడ్డి పేట్,
నియర్ ఎలైట్ రెస్టారెంట్, హైదరాబాద్.

## మొహమంతా రక్తంతో నటి అనసూయ



టాలీవుడ్ అనసూయ యాంకర్‌గా కెరీర్ మొదలెట్టి ఏకంగా స్టార్ నటిగా ఎదిగింది. పుష్ప, రంగస్థలం లాంటి సినిమాలతో ఎక్కడా లేని క్రేజ్‌ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం పుష్ప-2లోనూ నటిస్తోన్న అనసూయ.. తాజాగా మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆమె ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం సింబా. ఈ మూవీ ఇవాళ థియేటర్లలో సందడి చేస్తోంది. ఈ సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన స్టిల్స్‌ను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసింది. మురళీ మనోహర్ దర్శకత్వం వహించిన సింబాలో అనసూయ ప్రధాన పాత్రలో నటించింది. ఈ మూవీలో తన పాత్రకు సంబంధించిన ఫోటోలను తాజాగా ఇన్‌స్టాలో షేర్ చేసింది. మొహమంతా రక్తంతో తడిసి ఉన్న ఫోటోలు చూసి ఆడియన్స్ షాక్‌కు గురి అవుతున్నారు. అయితే ఈ పిక్స్ కేవలం సింబా చిత్రంలో స్టిల్స్ మాత్రమేనని.. సింబా ది ఫారెస్ట్ మ్యాన్ అంటూ క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కాగా.. పర్యావరణాన్ని మనం ఎలా కలుషితం చేస్తున్నామో... దానివల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామో అనే కథాంశంతో ఈ మూవీని తెరకెక్కించారు. ఇవాళ థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు ఆడియన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమా చూశాక కనీసం ఒక్కరిలో మార్పు వచ్చినా సంతోషమే అని గతంలో అనసూయ అన్నారు. ఇందులో జగపతిబాబు కీలక పాత్రలో కనిపించారు.


## గ్రామీణ నేపథ్యంలో సాగిన కమిటీ కుర్రోళ్లు



మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా... పవన్‌కల్యాణ్‌కు అభిమాని అయిన యదు వంశీ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమయ్యారు. 11 మంది కొత్త హీరోలు, నలుగురు హీరోయిన్లతో ఈ చిత్రం తెరకెక్కింది. సాయికుమార్, గోపరాజు రమణ, సీనియర్ నటి శ్రీ లక్ష్మి, 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ కిశోర్ కీలక పాత్రధారులు. ఇప్పటి వరకూ ఓటీటీ సిరీస్‌లకు నిర్మాతగా వ్యవహరించిన నిహారికకు నిర్మాతగా తొలి సినిమా ఇది. గ్రామీణ నేపథ్యం అంటూ ట్రైలర్లు, పోస్టర్‌లను ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. అది గోదావరి జిల్లాల్లోని పురుషోత్తమపల్లి అనే గ్రామం. అక్కడ గ్రామ దేవత బరింకాలమ్మ తల్లి. 12 ఏళ్లకు ఓసారి ఘనంగా జరిగే జాతర. స్నేహానికి మారుపేరుగా ఉండే 11మంది కుర్రోళ్లు. వారి ఆటలు, పాటలు. ఈసారి జాతర జరిగిన పది రోజులకు సర్పంచ్ ఎన్నికలు. ఆ ఎన్నికల్లో శివ (సందీప్ సరోజ్) సర్పంచ్‌గా, అతనికి ఎదురు పోలిశెట్టి బుజ్జి (సాయికుమార్) పోటీ చేయడానికి సన్నాహాల్లో ఉంటారు. అయితే గత జాతరలో 11 మంది స్నేహితుల్లో కులం రిజర్వేషన్ కారణంగా జరిగిన గొడవలో స్నేహితుడు ఆత్రం (నరసింహ) మరణిస్తాడు. దాంతో స్నేహితుల్లో కొందరు తలో దారికి వెళిపోతారు. ఆ స్నేహితులంతా జాతరలో కలిశారా? కులాలను అడ్డుపెట్టుకుని పన్నెండేళ్ల క్రితం జరిగిన గొడవను ఎప్పటికప్పుడు రగిలిస్తూ స్వార్థ ప్రయోజనాల కోసం పరితపించే ఊరి జనాలు ఎవరు? ప్రస్తుత ప్రెసిడెంట్ పోలిశెట్టి బుజ్జి (సాయి కుమార్) పాత్ర ఏమిటి? ఈసారి జాతరను 11 మంది కమిటీ కుర్రోళు ఎలా చేశారు అన్నది కథ. పురుషోత్తమ పల్లి అనే గ్రామంలో 12 ఏళ్లకు ఒకసారి వచ్చే జాతర నేపథ్యంలో సాగే కథ ఇది. దానికి 11 మంది చిన్ననాటి స్నేహితులు, ప్రేమ, రాజకీయం ఇలు పలు అంశాలను మిళితం చేసి దర్శకుడు యదువంశీ తెరకెక్కించారు. ఫస్టాఫ్ పాత్రల పరిచయం, వారి చిన్నతనం, అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ సాగింది. ఇంటర్వెల్ సమయానికి 11 మంది మిత్రుల్లో చిన్న కలహం అది ప్రాణాలు తీసేవరకూ వరకూ వెళ్లడం ఒక ట్విస్ట్‌లాగా ఇచ్చారు. పాత్రల పరిచయం, చిన్నప్పటి విషయాలు చెప్పడం కాస్త సాగదీతగా అనిపించినా స్నేహం మీద ఒక పాట, సంగీతం ఆ భావనను దూరం చేశాయి. 90ల్లో గ్రామీణ ప్రాంతాల జీవలశైలి కులమతాలకు అతీతంగా స్నేహితుల మధ్య మైత్రీ, అప్పటి ఆటలు, ప్రేమకథలు, భావోద్వేగాలను దర్శకుడు తన అనుభవం పరంగా హృద్యంగా, వినోదాత్మకంగా చెప్పాడు. ఫోన్‌లు సోషల్ మీడియా లేని సమయంలో పిల్లల జీవితం ఎలా ఉండేదో చక్కగా ఆవిష్కరించారు. సరదాగా సాగుతున్న స్నేహితుల మధ్య కులం కారణంగా చిన్నపాటి ఘర్షణ, అప్పటిదాకా కులమతాలకు అతీతంగా మెలిగిన స్నేహితులు, ఒక్కసారిగా దూరం కావడం, సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే బుజ్జి ఆ గొడవను రాజకీయ స్వార్ధానికి ఎలా వాడుకున్నాడు? జాతరలో విషాదం ఇవన్నీ కూడా ఉత్కంఠగా సాగుతాయి. 11 మంది మిత్రుల్లో చిన్నవాడైన నరసింహ అలియాస్ ఆత్రం మరణం గుండెల్ని కదిలిస్తుంది. కుర్రోళ్లు అంతా కమిటీగా ఏర్పడటం, జాతర ఘనంగా జరిపించడం వంటి సన్నివేశాలు బాగానే ఉంటాయి. తదుపరి సర్పంచ్ ఎన్నికల సన్నివేశాలు గత ఎన్నికలను తలపిస్తాయి. 'గెలవాలనే ఆశ... ఓడిపోతామనే భయం లేనోడు నిజమైన నాయకుడు, ఓడిపోయి కూడా జనాల్లో ఉండి సేవ చేయొచ్చు' అని శివ చెప్పే డైలాగ్‌లు జనసేన ప్రస్థానాన్ని గుర్తు చేస్తాయి. ఇందులో నటులు 11 మంది బాగా నటించారు. శివ, సుబ్బు, విలియం, బ్రిటీష్, కిశోర్, సూర్య ఇలా ప్రతి ఒక్కరూ తమ బెస్ట్ ఇచ్చారు. శివ, సుబ్బు, విలియం, సూర్య పాత్రలు బాగా రిజిస్టర్ అయ్యాయి. ఎమోషన్స్ బాగా పండించారు. సాయి కుమార్, గోపరాజు రమణల అనుభవం సినిమాకు ఉపయోగపడింది. 'కేరాఫ్ కంచరపాలెం' కిశోర్, శ్రీలక్ష్మి సెకెండాఫ్‌లో కంటతడి పెట్టిస్తారు. యూట్యూబ్ సిరీస్‌లతో ఫేమస్ అయిన ప్రసాద్ బెహరా పెద్దోడు పాత్రతో మెప్పించారు. యూట్యూబ్‌లో కామెడీ టైమింగ్‌తో అలరించిన అతను ఎమోషన్స్ పండించగలడని, అతనిలో కమెడీయన్ మాత్రమే కాదు. మంచి నటుడు ఉన్నాడని నిరూపించాడు. మిగతా ఆర్టిస్ట్‌లు అంతా పరిధి మేర నటించారు. నిర్మాతగా నిహారిక ఖర్చు చేసిన ప్రతి రూపాయి తెరపై కనిపించింది. వింటేజ్ లుక్ లో చాలా గ్రాండ్ గా తెరకెక్కించారు.

## డిజిపికి ఫిర్యాదు చేసిన అడ్వకేట్ బృందం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్9:** జనగామ,సిద్దిపేట, సిరిసిల్ల, సూర్యాపేట, మల్కాజిగిరి, వేములవాడ తదితర వేరు వేరు ప్రాంతాలలో పోలీసులు న్యాయవాదులపై ప్రదర్శించిన తీరు,దాడులు,అక్రమ కేసులు వంటి సంఘటనలపై శుక్రవారం రాష్ట్రంలోని వివిధ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లతో కలిసి రాష్ట్ర డిజిపిని కలిసి ఫిర్యాదు చేశారు.భాదింపబడే వారి పక్షాన అహర్నిశలూ న్యాయ పోరాటం చేస్తున్న న్యాయవాదులపై ఇలాంటి దాడులు జరపడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి పరిణామం కాదని పేరకొంటూ, ఇప్పటివరకు జరిగిన సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా చొరవ చూపాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వివిధ కమిషనరేట్లకు ఆదేశాలు, సర్కులర్స్, జారీ చేయమని తెలంగాణ రాష్ట్ర డిజిపి ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు క్రాంతి కుమార్, రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ వై కొండల్ రెడ్డి,నాంపల్లి బారసోసియేషన్ ప్రెసిడెంట్ జి రాజవర్ధన్ రెడ్డి, కరీంనగర్ బార అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.వి రాజకుమార్,థరూర్ బారాసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రామకృష్ణ, సిరిసిల్ల వేములవాడ బార్ అసోసియేషన్ సభ్యులు, వేణు,రవీందర్,సుదర్శన్ గౌడ్ లు పాల్గొన్నారు.



## వినూత్న కథాంశంతో సింబా

ఓ వైపు దర్శకునిగా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూనే మరోవైపు కథా రచయితగా వినూత్నమైన కాన్సెప్ట్‌తో పలు సినిమాలకు షోరన్నర్ గా వుంటున్నారు దర్శకుడు సంపత్ నంది. గాలిపటం, పేపర్ బాయ్, ఓదెల రైల్వేస్టేషన్ ఆయన కథలతో వచ్చిన సినిమాలే. ఇప్పుడు ఆయన కథతో మరో సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అదే 'సింబా'. రంగస్థలంలో పవర్ ఫుల్ రోల్స్ లో ఆదరగొట్టిన జగపతి బాబు., అనసూయ లాంటి స్టార్స్ ఇందులో ప్రధాన పాత్రలు పోషించడంతో సినిమా అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రకృతి నేపథ్యంలో ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్, సైంటిఫిక్ ఎలిమెంట్స్ జోడించి మురళీ మనోహర్ రెడ్డి తీసిన 'సింబా' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హైదరాబాద్ లో ఓ దారణ హత్య జరుగుతుంది. చనిపోయిన వ్యక్తి పార్థ(కబీర్ సింగ్) గ్రూపుకి సంబధించిన కీలక వ్యక్తి. దీంతో ఈ కేసును సీరియస్ గా తీసుకుంటారు పోలీసులు. విచారణ జరుగుతుండగానే మరో హత్య జరుగుతుంది. ఈ రెండు హత్యల వెనుక స్కూల్ టీచర్ అక్షిక(అనసూయ), ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ ఫాజిల్(శీనాథ్ మాగంటి) ఉన్నారని నిర్ధారించిన పోలీసులు వారిద్దరిని అరెస్ట్ చేస్తారు. ఇంతలో వీరిద్దరిని చంపాలని చూసి వ్యక్తి పోలీసుల సమక్షంలోనే హత్యకు గురౌతాడు. తర్వాత ఏం జరిగింది ? అసలు ఈ వరుస హత్యలకు కారణం ఏమిటి ? ఎవరు చంపుతున్నారు ? పార్థకి, హత్యలు చేస్తున్న వ్యక్తికి లింక్ ఏమిటి ? ఇందులో పురుషోత్తమ్ రెడ్డి(జగపతిబాబు) పాత్ర ఏమిటి ? ఇదంతా మిగతా కథ. 'సింబా'లో బయోలాజికల్ మెమరీ కాన్సెప్ట్ ఆధారంగా ఒక రివెంజ్ డ్రామాగా ఈ కథని తీర్చిదిద్దిన తీరు ఆకట్టుకునేలానే వుంటుంది. ముఖ్యంగా ఒక క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్ లో పర్యావరణం, పకృతి పరిరక్షణ గురించి చెప్పిన తీరుని అభినందనీయం. నిజానికి సమాజానికి చాలా అవసరమైన అంశం ఇది. మర్డర్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ తరహాలో సినిమా మొదలౌతుంది. ఫస్ట్ హాఫ్ లో వచ్చే వరుస హత్యలు కథపై ఆసక్తిని పెంచుతాయి.

